
లాజికల్ డయాగ్రమ్స్-5

తార్కిక చిత్ర పటంలోనే ప్రశ్నకు సమాధానం ఉంటుంది. మనకు కావాల్సిందల్లా ఉన్న సమాధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వేగంగా గుర్తించడమే. గతంలో వివిధ పరీక్షల్లో ఈ అంశంపై వచ్చిన ప్రశ్నలను పరిశీలిద్దాం.

1. కింది చిత్రంలో త్రిభుజం పట్టణ వాసులను, చతురస్రం కష్టపడి పనిచేసే వారిని, వృత్తం చదువుకున్న వారిని సూచిస్తుంది. అయితే ఏది కష్టపడి పనిచేయని, చదువుకున్న పట్టణ వాసులను సూచిస్తుంది?




సమాధానం: కష్టపడి పనిచేయనివారు అన్నారు. అంటే చతురస్రంలో ఉండకూడదు. చదువుకున్న పట్టణ వాసులు అంటే వృత్తంలో, త్రిభుజంలో ఉండాలి.

చతురస్రంలో లేకుండా, వృత్తంలో, త్రిభు జంలో ఉంది IV.

∴ కష్టపడి పనిచేయని చదువుకున్న పట్టణ వాసులను IV సూచిస్తుంది.


2. కింది చిత్రంలో త్రిభుజం బాలికలను, చతురస్రం ఆటగాళ్లను, వృత్తం శిక్షకుల (Coaches)ను సూచిస్తుంది. అయితే ఈ చిత్రం ఆధారంగా శిక్షకులు కాని, ఆట ఆడగలిగిన బాలికలను గుర్తించండి?



సమాధానం: శిక్షకులు కానివారు అంటే వృత్తంలో ఉండకూడదు. ఆట ఆడగలిగిన బాలికలు అంటే చతురస్రం, త్రిభుజంలో ఉండాలి. వృత్తంలో లేకుండా, చతురస్రంలో, త్రిభుజంలో ఉన్న అక్షరం 'B'.

∴ శిక్షకులు కాని, ఆట ఆడగలిగిన బాలి కలను 'B' సూచిస్తుంది.

3. కింది చిత్రంలో త్రిభుజం మహిళలను, దీర్ఘచతురస్రం ఉద్యోగస్తులను, వృత్తం డాక్టర్లను సూచిస్తుంది. అయితే కింది చిత్రం ఆధారంగా ఉద్యోగులు కాని, మహిళా డాక్టర్లను గుర్తించండి?




సమాధానం: ఉద్యోగులు కానివారు అంటే దీర్ఘచతురస్రంలో ఉండకూడదు. మహిళా డాక్టర్లు అంటే త్రిభుజంలో, వృత్తంలో ఉండాలి.

దీర్ఘచతురస్రంలో లేకుండా త్రిభుజంలో, వృత్తంలో ఉన్న అంకె '7'.

∴ ఉద్యోగులు కాని, మహిళా డాక్టర్లను '7' సూచిస్తుంది.


4. కింది చిత్రాన్ని పరిశీలించి, చదువుకోని, ఉద్యోగం చేస్తున్న యువతను గుర్తించండి?



సమాధానం: చదువుకోనివారు అన్నారు. అంటే చదువుకున్నవారిని సూచించే వృత్తంలో ఉండకూడదు. ఉద్యోగం చేస్తున్న యువత అన్నారు. కాబట్టి మిగతా రెండు వృత్తాల్లో ఉండాలి. ఆ విధంగా '4' ఉంది.

∴ చదువుకోని, ఉద్యోగం చేస్తున్న యువ తను '4' సూచిస్తుంది.

సూచనలు (5 నుంచి 8 ప్రశ్నల వరకు): కింది చిత్రంలో చిన్న త్రిభుజం ఉపాధ్యాయులను, పెద్ద త్రిభుజం రాజకీయ నాయకులను, వృత్తం పట్ట భద్రులను, దీర్ఘచతురస్రం పార్లమెంటు సభ్యులను సూచిస్తుంది. ఈ చిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.



5. రాజకీయ నాయకులు కాకుండా, ఉపాధ్యాయులు, పట్టభద్రుల్లో ఏదో ఒకటి అయిన వారు ఎవరు?

సమాధానం: రాజకీయ నాయకులు కాకుండా ఉండాలి అంటే పెద్ద త్రిభుజంలో ఉండకూ డదు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల్లో ఏదో ఒకటి అయి ఉండాలి. అంటే చిన్న త్రిభు జంలో గాని, వృత్తంలో

గాని ఉండాలి.

పెద్ద త్రిభుజంలో లేకుండా చిన్న త్రిభుజంలో గాని, వృత్తంలో గాని ఉన్న అక్షరాలు A, E.

∴ రాజకీయ నాయకులు కాకుండా, ఉపా ధ్యాయులు, పట్టభద్రుల్లో ఏదో ఒకటి అయిన వారిని "A, E" సూచిస్తున్నాయి.

6. పార్లమెంటు సభ్యులు కాని, రాజకీయ నాయకులైన పట్టభద్రులు ఎవరు?

సమాధానం: పార్లమెంటు సభ్యులు కాకూడదు అంటే దీర్ఘచతురస్రంలో ఉండకూడదు. రాజకీయ నాయకులైన పట్టభద్రులు అంటే పెద్ద త్రిభుజంలో, వృత్తంలో కామన్‌గా ఉండాలి.

దీర్ఘచతురస్రంలో ఉండకుండా పెద్ద త్రిభుజంలో, వృత్తంలో కామన్‌గా ఉన్న అక్షరాలు "B, C".

∴ పార్లమెంటు సభ్యులు కాకుండా, రాజకీయ నాయకులైన పట్టభద్రులను "B, C"లు సూచిస్తాయి.

7. ఉపాధ్యాయులు, పట్టభద్రులు కాకుండా ఉన్న రాజకీయ నాయకులను గుర్తించండి?

సమాధానం: ఉపాధ్యాయులు, పట్టభద్రులు కాకుండా ఉండాలి అంటే చిన్న త్రిభుజంలో ఉండకూడదు, వృత్తంలో ఉండకూడదు. రాజకీయ నాయకులు అంటే పెద్ద త్రిభుజంలో ఉండాలి.

చిన్న త్రిభుజంలో, వృత్తంలో లేకుండా పెద్ద త్రిభుజంలో ఉన్న అక్షరాలు L, H.


∴ ఉపాధ్యాయులు, పట్టభద్రులు కాకుండా ఉన్న రాజకీయ నాయకులను "L, H". సూచిస్తాయి.

8. పార్లమెంటు సభ్యులైన పట్టభద్రులైన ఉపాధ్యాయులను గుర్తించండి?

సమాధానం: పార్లమెంటు సభ్యులైన, పట్టభద్రులైన ఉపాధ్యాయులు అంటే దీర్ఘచతురస్రం, వృత్తం, చిన్న త్రిభుజం మూడింటిలో కామన్‌గా ఉండాలి. అలా కామన్‌గా "F" ఉంది, కాబట్టి సమాధానం "F" అవుతుంది.

∴ పార్లమెంటు సభ్యులైన, పట్టభద్రులైన ఉపాధ్యాయులను "F" సూచిస్తుంది.

9. కింది చిత్రంలో త్రిభుజం ఆరోగ్యవంతులను, చతురస్రం వృద్ధులను, వృత్తం పురుషులను సూచిస్తుంది. అయితే ఈ చిత్రం ఆధారంగా వృద్ధులు కాని ఆరోగ్యవంతులైన పురుషులను గుర్తించండి?




సమాధానం: వృద్ధులు కానివారు అంటే చతురస్రంలో ఉండకూడదు. ఆరోగ్యవం తులైన పురుషులు అంటే త్రిభుజంలో, వృత్తంలో రెండింటిలో కామన్‌గా ఉండాలి.

చతురస్రంలో లేకుండా త్రిభుజంలో, వృత్తంలో కామన్‌గా ఉన్న అంకె ''2''.

∴ వృద్ధులు కాని, ఆరోగ్యవంతమైన పురు షులను ''2'' సూచిస్తుంది.

10. కింది చిత్రం ఆధారంగా శాశ్వత ఉద్యోగులు కాని, చదువుకున్న ఉద్యోగులను గుర్తించండి?



సమాధానం: శాశ్వత ఉద్యోగులు కాకూడదు. అంటే త్రిభుజంలో ఉండకూడదు. చదువు కున్న ఉద్యోగులు అంటే రెండు వృత్తాల్లో కామన్‌గా ఉండాలి.

త్రిభుజంలో లేకుండా రెండు వృత్తాల్లో కామన్‌గా ఉన్న అక్షరాలు b, d.

∴ శాశ్వత ఉద్యోగులు కాని చదువుకున్న ఉద్యోగులను "b, d" సూచిస్తున్నాయి.